క్లుప్తంగా

మంచినీటి సరఫరా నిలిపివేత

కూకట్‌పల్లి: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పంపు మోటార్ల మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో సోమ, మంగళవారాల్లో మంచినీటి సరఫరాను నిలిపివేయనున్నట్లు డీఈఎం వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. 23న ఎల్లమ్మబండ పరిధిలోని మహంకాళి నగర్, ఇంద్రా హిల్స్, ఎన్‌టీఆర్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్, సిక్కుల బస్తీ, ఆశా నగర్, శ్రీనగర్ కాలనీ, 24న పీజేఆర్ నగర్, మొగులమ్మ బస్తీ, రాజీవ్‌గాంధీ నగర్, దత్తాత్రేయకాలనీ, శివమ్మ కాలనీ, కమలమ్మ కాలనీ, జన్మభూమి కాలనీ, అంబేద్కర్‌నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, మహవీర్ నగర్ ప్రాంతాల్లో అదే విధంగా భాగ్యనగర్ సెక్షన్ పరిధిలోని శ్రీరాంనగర్, కృష్ణవేణినగర్, సాయిచరణ్‌కాలనీ, సాయి ప్రశాంత్‌నగర్ కాలనీలో మంచినీటి సరఫరా ఉండదన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు..

మూసాపేట: కేపీహెచ్‌బీ అంకుర 11 కె.వి. ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ శంకర్ తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంకుర హాస్పిటల్ పరిసరాలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేపీహెచ్‌బీ 7వ ఫేజ్, ఇందూవిల్లా, అపార్టుమెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ: విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ విద్యా సాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీ సబ్ డివిజన్ 4వ ఫేజు 11 కె.వి. ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంఐజి 570, 701–850, చర్చి, భువన విజయం గ్రౌండ్ ప్రాంతాల్లో, ట్రావెన్స్ 11 కె.వి. ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మంజీరామాల్ నుంచి జేఎన్‌టీయు గేట్, రెయిన్‌ట్రీ హాస్పిటల్, వీఆర్‌కె సిల్క్స్, బజాజ్ షోరూం, రెమెడీ హాస్పిటల్, 4వ రోడ్డు, యంఆర్ షాపింగ్, చందనా బ్రదర్స్ షాపు లైన్ ఏబి, బాటా షోరూం ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

జేఎన్‌టియుహెచ్ సబ్ స్టేషన్ పరిధిలో..

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ సత్యవాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సర్దార్‌పటేల్‌నగర్, వసంత్‌నగర్, డీఆర్ కాలనీ, ఎస్ఎస్ నగర్ ప్రాంతాలు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఎస్‌పీనగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతం, సాయినగర్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆహ్వానం...



జేడీ లక్ష్మీనారాయణను ఆహ్వానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మోతీనగర్: లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బంజారాహిల్స్ శాఖ గోల్డెన్ జూబ్లీ వారోత్సవాలు ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు సీహెచ్. సత్యనారాయణ, రోణంకి జగన్నాథం, టీవీ సుబ్బారావు తెలిపారు. వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆదివారం మాజీ ఐపీయస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణను ఆహ్వానించారు.

నేడు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఉదయం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేయనున్నట్లు కార్యాలయం సిబ్బంది ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీవీనగర్ రోడ్డు నెంబర్ 9, తులసినగర్ ఆలయం, గాయత్రినగర్ లైబ్రరీ పార్కు ప్రాంతం, సంపత్‌రెడ్డి అపార్టుమెంట్ దగ్గర, న్యూ అల్లాపూర్ చిల్ల దగ్గర, శివాజినగర్ టెంపుల్ దగ్గర, కెఎస్‌నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

సాక్షి,సిటీబ్యూరో: కేపీహెచ్‌బీ 3వ ఫేజ్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీత్యాగరాజ స్వామి వారి 176వ ఆరాధనోత్సవాలు 'సుస్వర మ్యూజిక్ అకాడమీ' నాగరాజప్రసాద్, శ్రీమన్నారాయణ అధ్వర్యంలో విద్యార్థులు, గురువులు ఘనంగా నిర్వహించారు. శ్రీ త్యాగరాజ స్వామి వారి పంచరత్న కీర్తనతో ప్రారంభమైన ఆరాధనోత్సవాల్లో స్వామి వారి వివిధ కృతులను పిల్లలు భక్తి శ్రద్ధలతో ఆలపించారు.





పాత విద్యుత్ స్తంభాలను తొలగించాలి





మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ తులసినగర్‌లో రెండు దశాబ్దాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. వాటిలో కొన్ని విరిగి నేలకు ఒరిగాయి. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా తులసీనగర్‌లోని విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి. ఎలాంటి ప్రమాదం సంభవించక ముందే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

– సామ కొండల్‌రెడ్డి, తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

వాకింగ్ ట్రాక్‌ను పరిశుభ్రంగా ఉంచాలి





మూసాపేట: కూకట్‌పల్లి ఐడీయల్ చెరువు వాకింగ్ ట్రాక్‌పై నిత్యం వందలాదిమంది వాకింగ్ చేస్తుంటారు. అయితే రాత్రి వేళల్లో బర్త్‌డే పార్టీల పేరుతో సందడి చేస్తున్న యువత చెత్తా చెదారం అక్కడే పడవేస్తుండటంతో ఆ ప్రాంతం డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఉదయాన్నే శుభ్రం చేయకపోవటంతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా శుభ్రం చేసిన చెత్తా చెదారాన్ని పక్కనే కుప్పలుగా పడవేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది.

– అభిలాష్, మూసాపేట

చెత్తా చెదారంతో దుర్గంధం...



చెరువు కట్టపై పేరుకు పోయిన చెత్తా చెదారం



ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయకాలనీ సమీపంలోని ప్రగతినగర్ చెరువు కట్టపై చెత్తా చెదారం పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. మాంసపు వ్యర్థాలను సైతం తీసుకువచ్చి ఇక్కడ పడవేయడంతో వీధి కుక్కలు వాటిని రోడ్లపైకి లాక్కువస్తున్నాయి. చెరువు పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాములకు ఆవాసంగా మారింది. జీహెచ్‌యంసీ సిబ్బంది చెరువు కట్ట వద్ద ఎలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం లేదు. పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చెరువు కట్టపై చెత్తా చెదారం వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

– శ్రీపతినాయుడు, దత్తాత్రేయ కాలనీ

రైతు బజార్‌ను వినియోగంలోకి తేవాలి



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ ఎల్లమ్మబండలో రూ.కోట్లు వెచ్చించి రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఈ ప్రాంతంలో రైతులకు కూరగాయల మార్కెట్ ఉందన్న విషయం కూడా తెలియకపోవడంతో నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని రైతులను సంప్రదించి ఎల్లమ్మబండలోని రైతు బజార్‌లో కూరగాయల విక్రయం చేసుకునేలా ప్రోత్సహించాలి. వినియోగదారులకు తాజా కూరగాయలు సరసమైన ధరలకు అందేలా, రైతులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

– కుమార్ యాదవ్

రోడ్డు పక్కన చెత్తతో ఇబ్బందులు



మోతీనగర్: రాజీవ్‌గాంధీ నగర్ నుంచి మూసాపేటకు వెళ్లే ప్రధాన రోడ్డులో రోడ్డు పక్కనే చెత్తా చెదారం వేయటంతో వాహనచోదకులకు, పాదాచారులకు ఇబ్బందికరంగా తయారైంది. చెత్తా చెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను మూగజీవాలు తినటంతో మృత్యువాత పడే ప్రమాదం ఉంది. అంతేకాకుండా చెత్తా చెదారంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లటంతో ఆ వైపు వెళ్లాలంటే పలువురు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించి రోడ్డు పక్కన పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలి.

– పల్లపు వేణు, ఆర్‌కె. సొసైటీ

పార్కు ఏర్పాటు చేయాలి...



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ ఆలివ్న్‌కాలనీ ఫేజ్ టు సొసైటీ భవన సమీపంలో నాలా వద్ద ఉన్న స్థలాన్ని హౌసింగ్ సొసైటీ జీహెచ్‌యంసీ పార్కు కోసం కేటాయించింది. పార్కును అభివృద్ధి చేయాలని పలు మార్లు జీహెచ్‌యంసీ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఏళ్లు గడుస్తున్నా ఈ స్థలంలో పార్కు నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానికులు దానిని వాహనాల పార్కింగ్ కోసం ఉపయోగిస్తున్నారు. కాలనీలో ఒక్కపార్కు కూడా లేకపోవడంతో సీనియర్ సిటిజన్స్ కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్‌యంసీ అధికారులు జోక్యం చేసుకుని పార్కుతో పాటు షటిల్ కోర్టు ఏర్పాటు చేయాలి.

– ఇస్మాయిల్, ఆల్విన్‌కాలనీ విశ్రాంత ఉద్యోగి

అభివృద్ధిని చూసి పట్టం కట్టాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కేపీహెచ్‌బీ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ డివిజన్‌లో రూ.1.25 లక్షల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ మంద శ్రీనివాసరావుతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.మహాత్మాగాంధీ పార్కు అభివృద్ధి పనులు, బుద్ధ వర్టెక్స్ వద్ద సీసీ రోడ్డు పునరుద్ధరణ, శిల్పా ఎవెన్యూ నందనవనం పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేపీహెచ్‌బీ డివిజన్‌లోని పార్కులు అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక నిధులు కేటాయించామన్నారు. అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఇండోర్ స్టేడియాలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని ప్రజలు జరుగుతున్న అభివృద్ధిని గుర్తించి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని, అన్ని ప్రాంతాల వారు ఇక్కడ నివసించడం ఆనందంగా ఉందన్నారు. ఎవరికైనా మౌలిక సదుపాయాల కల్పనల విషయంలో సమస్యలు ఎదురైతే నేరుగా తన కార్యాలయంలో సందర్శించవచ్చన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా,నాయకులు సాయిబాబా చౌదరి, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, శ్యామలరాజు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

యువత దేశానికి వెన్నెముక



యువత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: యువత దేశానికి వెన్నుముక అని, యువతను తప్పుదారి పట్టిస్తున్న అరాచక శక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, వాటిని నమ్మి చెడు తోవలో వెళ్లొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. వెంకట్‌రావునగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కూకట్‌పల్లి యువత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత ఎప్పుడు మంచికి ఆదర్శంగా నిలిచి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు యువతను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు అంతర్జాతీయ కంపెనీలు తీసుకువచ్చి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు బాటలు వేస్తున్నారన్నారు. మంత్రి కేటీఆర్ దావోస్‌లో పర్యటించి వేల కోట్ల రూపాయల పెట్టుబడులను హైదరాబాద్ నగరానికి తీసుకువచ్చారన్నారు. మతం, కులం పేరుతో యువతను రెచ్చగొట్టి రాజకీయంగా పబ్బం గడుపుకోవాలనుకుంటున్నారని వారిని నమ్మి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. ఈ సందర్భంగా చైతన్య యాదవ్, సంతోష్, మహేష్, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రభాకర్‌లను అభినందించారు.

శ్రీరక్షిత డైమండ్ జ్యూవెల్స్ ఆధ్వర్యంలో డైమండ్ ఎక్స్‌పో



వజ్రాభరణాలను ప్రదర్శిస్తున్న దివ్య రక్షిత

కూకట్‌పల్లి: బంగారు, వజ్రాభరణాలను ప్రత్యేక డిజైన్లలో రూపొందించి వినియోగదారుల మన్ననలు అందుకుంటున్న శ్రీరక్షిత డైమండ్ జ్యూవల్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు దివ్య రక్షిత మాట్లాడుతూ తాను ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తిలో ఉన్నట్లు తెలిపారు. వినియోగదారులను ఆకట్టుకునేందుకు నూతన కలెక్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రెగ్యులర్ మోడల్స్‌తో పాటు హెరిటేజ్ మోడల్స్ సైతం తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. అనేక రకాల మోడల్స్‌ను తానే రూపొందిస్తున్నానని తెలిపారు. ప్రజల బడ్జెట్‌కు అనుగుణంగా బయట కంటే అతి తక్కువ ధరలకే ఎన్నో బంగారు, వజ్రాభరణాలను అందిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. కూకట్‌పల్లిలోని వివేకానందనగర్, రిలయన్స్ ఫ్రెష్ పక్కన ఉన్న శ్రీ రక్షిత డైమండ్స్ జ్యూవెల్స్ షోరూంలో ఎక్స్‌పోను ఏర్పాటు చేశామన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



పరీక్షలు చేయించుకుంటున్న ఏఎస్‌రాజునగర్ కాలనీ వాసులు

ఆల్విన్‌కాలనీ: యశోధ హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నెఫ్రాలజి వైద్యులు విజయ్ వర్మ, పల్మనాలజి వైద్యులు చేతన్ రావు, కార్డియో వైద్యులు డాక్టర్ భరత్ వి పురోహిత్, ఆర్థోపెడిక్ వైద్యులు కీర్తి పాలడుగులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మంది పైగా రోగులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమానికి కాలనీ అధ్యక్షుడు నర్సింహా రావు, సెక్రటరి సతీష్‌రావు, కిషోర్, కంబారం రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది రాజిరెడ్డి, రాజ్ కుమార్, నీరజ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌యస్‌లో చేరిన స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు

కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్‌కాలనీకి చెందిన స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు సుమారు 100 మంది సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో ఆదివారం బీఆర్‌యస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు ఇందిరానగర్ ప్రాంతం ఎంతో అస్తవ్యస్తంగా ఉండేదని, నేడు అద్దాల్లాంటి రోడ్లతో ప్రతి ఇంటికి మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గత 60 ఏళ్లలో ఏ నాయకుడు చేయని పనులు ఎమ్మెల్యే కృష్ణారావు చేసి చూపించారని, ఆయన చేసిన అభివృద్ధి చూసి బీఆర్‌యస్ పార్టీలో చేరామని తెలిపారు.

రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాధవాచారి



మాధవాచారికి నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారులు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ రాణాప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో జరిగాయి. అధ్యక్ష ఎన్నికల బరిలో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడ్డారు. మాధవాచారి సమీప అభ్యర్థులపై గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాధవాచారి మాట్లాడుతూ తాను గతంలో చేసిన అభివృద్ధే తన గెలుపునకు దోహదపడిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం సహాయ సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక



మాణిక్‌రావ్ ఠాక్రేను కలిసిన యుగంధర్‌రెడ్డి

బాలానగర్: ఏబ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి ఆదివారం గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై, హాత్‌సే హాత్ జోడో యాత్రపై వారు చర్చించారు.

నాగర్‌కర్నూల్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు



దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి: నాగర్‌కర్నూల్‌లో జరుగుతున్న దళిత, గిరిజన ఆత్మ గౌరవ సభకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి టీపీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో పలువురు నేతలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూలులో ఎస్సీ, ఎస్టీ నాయకులపై జరిగిన దాడి సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ప్రభుత్వం మార్కండేయ ప్రాజెక్టు హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన తమ నాయకులను అడ్డుకుని, చంపే ప్రయత్నం చేయడమేగాక వారి పైనే కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆదివారం నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మ గౌరవ సభ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, జిల్లా ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, బాల నర్సింహ, జావెద్ అలీ, మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్పలో జాతీయ స్థాయి శాస్త్రీయ వాద్య సంగీత పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు



ప్రతిభ కనబర్చిన కళాకారులు

కేపీహెచ్‌బీకాలనీ: కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళానిలయంలో కొనసాగుతున్న జాతీయ స్థాయి శాస్త్రీయ వాద్య సంగీత పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో 60 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. హిందుస్థానీ వాద్య సంగీతం, తబలా విద్వాంసులు దినేష్ పాటిల్, ప్రశాంత్ సర్దేశముఖ్, హిందుస్థానీ కర్ణాటక వాద్య సంగీతం ఫ్లూట్ విద్వాంసులు పి.విద్యాసాగర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీల అనంతరం ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంకల్ప సిబ్బంది, ప్రిన్సిపాల్ గుమ్మడి జనార్దన్, సెక్రటరీ ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి, జే. ఉత్తేజ్ కుమార్, టి. విజయభాస్కర్, జి. ప్రకాష్, ఎస్. రమణ, డా. ఆకుల శ్రీధర్, బీ. గోపీ కృష్ణ, బి. వినోద్ కుమార్, ఎస్. సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 15 వేల మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1 లక్ష 116 రూపాయలు అందిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్వీ ఉత్సవాలు



గ్యార్వీ ఉత్సవాల్లో పాల్గొన్న చున్నూ పాషా తదితరులు

మూసాపేట: కూకట్‌పల్లి ఐడిఎల్ చెరువు వద్ద ఉన్న దర్గా వద్ద ఆటో స్టాండ్ మెంబర్స్ ఆధ్వర్యంలో ఆదివారం గ్యార్వీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చున్నూ పాషా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ యాదవ్, మైసయ్య యాదవ్, అజాజ్, హుస్సేన్, ఆటో స్టాండ్ మెంబర్లు యూసుఫ్, సమీర్, ఫరీద్, ఫిరోజ్, గౌస్, అంజద్, సాజిద్, రజక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని ఎస్సీ బస్తీలో సీసీ రోడ్డు పనులను ఆదివారం ఏఈ అరవింద్‌కుమార్ ప్రారంభించారు. రోడ్డు అధ్వానంగా మారిందని బస్తీ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ దృష్టికి తెచ్చారు. తక్షణమే స్పందించిన వారు సీసీ రోడ్డు పనులను చేపట్టాలని ఏఈని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయన రోడ్డు పనులను ప్రారంభించారు.

